నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 11 ఫిబ్రవరి 2023



క్యాన్సర్‌పై గ్రామస్తులకు అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో సర్పంచ్ మూల నిర్మల సూర్యరెడ్డి, హెచ్ఈ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని సూచించారు. మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకొని ఆనందంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడిపిఓ జయమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య , ఏఎన్ఎం చంద్రకళ, వనజ, అంగన్వాడీ టీచర్ మాధవి, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

నాతోని కాదు.. మీరే తాళం తీస్కొని ఉండుర్రి

ఇంతకంటే చేయగలిగిందేం లేదు: ఎమ్మెల్యే



నవ తెలంగాణ-దుబ్బాక

'డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లిస్టులో పేర్లు వచ్చినోల్లు తాళం తీస్కొని ఉండుండ్రి. నాతోని కాదు. ఇంతకంటే నేను చేయగలిగిందేం లేదు' అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే రఘునందన్ రావు పైవ్యాఖ్యలు చేశారు. 'నీతోని కానప్పుడు గెలిచి ఏం లాభం' అని ఎమ్మెల్యే వ్యాఖ్యలపై గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

బీసీ రుణాలకు విరామం

- కార్యాచరణ ప్రణాళికకు నిధుల్లేవు
- 2017-18లో రుణాల మంజూరు
- నాలుగేళ్లుగా సబ్సిడీ రుణాల్లేవు?
- పేరుకే 11 ఫెడరేషన్లు.. సబ్సిడీ రుణాల్లేవు
- స్వయం ఉపాధి కోసం నిరుద్యోగుల నిరీక్షణ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీల సంక్షేమానికి నిధుల కొరత వెంటాడుతోంది. స్వయం ఉపాధి పథకాల కింద సబ్సిడీ రుణాలివ్వడం ఆగిపోయింది. బీసీ నిరుద్యోగులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు. బీసీల కోసం 11 ఫెడరేషన్లున్నాయి. ఎంబీసీలు, సంచార కులాలకు ప్రత్యేకంగా రుణాలిచ్చే పథకాలూ ఉన్నాయి. వీటికి నిధులు విడుదల చేయకపోవడంతో రుణాల మంజూరు ప్రక్రియ కొనసాగట్లేదు. జనాభాలో సింహ భాగంగా ఉన్న బీసీల సంక్షేమానికి అవసరమైన నిధుల్ని కేటాయించి సబ్సిడీ రుణాలివ్వాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బీసీ సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మేరకు మొదటి ఏడాదిలో సబ్సిడీ రుణాలిచ్చింది. ఆ తర్వాత నిధులివ్వకపోవడంతో రుణాల మంజూరు, గ్రౌండింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. బీసీ నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకునేందుకు రుణాలిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. కొందరు సబ్సిడీ వస్తుందనే నమ్మకంతో ముందస్తుగానే వివిధ యూనిట్లు పెట్టుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు రుణాలిచ్చారు. ఆ తర్వాత నుంచి రుణాలివ్వడంలేదు.

2017-18తోనే సరిపుచ్చారు

బీసీ కార్యాచరణ ప్రణాళిక కింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాల కోసం 2017-18 ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీ రుణాలిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో 2017-18లో స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న క్యాటగిరి-1 ఐఎస్‌బీ సెక్టర్ కింద ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున 766 మందికి రుణాలిచ్చారు. సబ్సిడీ కింద రూ.3.83 కోట్లు అందజేశారు. క్యాటగిరి-2 ఐఎస్‌బీ సెక్టర్ కింద రూ.2 లక్షల విలువ కల్గిన యూనిట్లను 10 మందికి 70 శాతం సబ్సిడీతో రుణాలిచ్చారు. సిద్దిపేట జిల్లాలో వ్యక్తిగత రుణాల కోసం 19,683 మంది దరఖాస్తు చేసుకోగా 972 మందిని ఎంపిక చేసి చిన్న చిన్న కుటీర పరిశ్రమల కోసం రూ.4.86 కోట్లు చెల్లించారు. మెదక్ జిల్లాలో వ్యక్తిగత రుణాలు, 11 ఫెడరేషన్లు, ఎంబీసీల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో 850 మందిని ఎంపిక చేశారు. వీరికి రూ.50 వేల చొప్పున రూ.4.25 కోట్లు మంజూరు చేశారు.

2019 నుంచి రుణాలకు నిధుల్లేవు

2019 ఆర్థిక సంవత్సరం నుంచి బీసీ సంక్షేమ శాఖలో కార్యాచరణ ప్రణాళిక కింద సబ్సిడీ రుణాల్విడం లేదు. నాగుగేళ్లుగా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలో సబ్సిడీ రుణాలకు బడ్జెట్ విడుదల కాలేదు. మూడు జిల్లాల్లో కలిపి 2017-18 ఆర్థిక సంవత్సరంలో 3 వేల యూనిట్లు మంజూరు చేశారు. 2019, 2020, 2021, 2022 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా సబ్సిడీ రుణాలివ్వడం లేదు. ఏటా మూడు వేల మంది చొప్పున 12 వేల మంది నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు అందని ద్రాక్షలా మారాయి. మూడు జిల్లాల్లో బీసీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణాలుగా స్వయం ఉపాధి కోసం 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.12.94 కోట్లు ఇచ్చారు. ఏడాదికి సుమారు 13 కోట్ల చొప్పున ఈ నాలుగేళ్లలో రూ.50 కోట్లపైనే నిధులు రాకుండా పోయాయి.

11 ఫెడరేషన్లున్నా..

బీసీ కార్పొరేషన్‌తో పాటు 11 ఫెడరేషన్లున్నాయి. 2017-18లో వివిధ ఫెడరేషన్ల కింద 5,949 దరఖాస్తులొచ్చాయి. వడ్డెర ఫెడరేషన్ ద్వారా 243, రజక 1213, నాయిబ్రహ్మణ 1186, ఉప్పర 221, కృష్ణబలిజపూసల 58, వాల్మీకి, బోయ 25, శాలివాహన 607, మేదరి 61, విశ్వబ్రహ్మణ 1173, గీత 1224 చొప్పున దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి నిధుల్లేక గ్రౌండింగ్ పూర్తవ్వలేదు. పథకాలున్నా ప్రభుత్వం నిధులు సరిపడా కేటాయించకపోడంతో రుణాలు అందని పరిస్థితి నెలకొందని బీసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. బడ్జెట్ విడుదల కాగానే రుణాల మంజూరు ప్రక్రియను మొదలు పెడతామని బీసీ సంక్షేమ అధికారి జగదీశ్ తెలిపారు.

గజ్వేల్‌లో కేసీఆర్ కప్ క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ- గజ్వేల్

ఈ నెల 17న సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడలను నిర్వహిస్తున్నామని ఎఫ్డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కబడ్డీ బాలుర విభాగంలో జిల్లా స్థాయి టోర్నమెంట్, బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో గజ్వేల్ నియోజకవర్గస్థాయి టోర్నమెంట్ ఉంటుందన్నారు. ఈ క్రీడలు ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఈ నెల 16న ఫైనల్ మ్యాచ్‌లు, బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు.

చౌటపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని చౌటపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని అక్కన్నపేట ఎంపీపీ మాలోత్ లక్ష్మి బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 72 పాడి పశువులకు గాను గర్భకోశ వ్యాధికి సంబంధించిన చికిత్స అందించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సహాయక సంచాలకులు డాక్టర్ వెంకటరెడ్డి, మండల పశువైద్యాధికారి విజయ భార్గవ్, సర్పంచ్ గద్దల రమేష్, ఎంపీటీసీ సుగుణ రాజయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెళ్లిళ్ల సీజన్‌లో రాయితీపై అద్దె బస్సులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పెళ్లిళ్ల సీజన్‌లో టీఎస్ఆర్టీసీ అద్దె బస్సులపై 10 శాతం రాయితీ ఇస్తుందని, జూన్ 30వ తేదీ వరకు రాయితీ వర్తింపజేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుందన్నారు. శుభకార్యాలకు అద్దె బస్సులపై ప్రత్యేక రాయితీని కల్పిస్తోందన్నారు. అన్ని రకాల బస్ సర్వీస్లపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాసం, వనభోజనాలు, శబరిమల అయ్యప్ప దర్శనం సందర్భంగా అద్దె బస్సులకు రాయితీని గతంలో కల్పించామన్నారు. గత ఏడాది డిసెంబర్ 31తో ఆ రాయితీ గడువు ముగిసిందన్నారు. శుభకార్యాల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడొద్దనే అద్దె బస్సులపై 10 శాతం రాయితీ కల్పించినట్లు వెల్లడించారు. ప్రైవేట్ వాహనాల కన్నా చాలా తక్కువ ధరకే తమ సంస్థ బస్సులను అద్దెకు ఇస్తోందన్నారు. ముందస్తుగా ఎలాంటి నగదు డిపాజిట్ లేకుండానే ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నామని వివరించారు. అద్దె బస్సుల బుకింగ్ కోసం, వివరాల కొరకు గజ్వెల్ -ప్రజ్ఞాపూర్ డిపోలో సంప్రందించాలని కోరారు.

వ్యక్తికి జీవిత ఖైదీ



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన మిరదొడ్డి కుమార్(37) తన తల్లి పోచవ్వ(76)ను 2022 మార్చి 22న గొంతు నులిమి హత్య చేసి బంగారు కమ్మలును దొంగతనం చేశాడు. ఈ విషయంపై నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ అనంతరం రామయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం కుమార్‌కు జీవిత ఖైదు విధిస్తూ జడ్జి పి.లక్ష్మిశారద తీర్పు చెప్పారు. కుమార్‌కు రూ.15 వేల జరిమానా విధిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడేలా చేసిన పీపీగా షేక్ ఫజల్ అహ్మద్, నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కోర్ట్ కానిస్టేబుల్ సాయి బాబాను ఎస్పీ అభినందించారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా సంజీవరెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడిగా చింతలపల్లి సంజీవరెడ్డిని రెండో దఫా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ తెలిపారు. ఎన్నికైన సంజీవరెడ్డిని ఎంపీపీ నిర్మల, సర్పంచులు బైలయ్య, కవ్వ లింగారెడ్డి, కర్రావుల సరోజన, ఎర్రవెల్లి మమత, ముక్కీస తిరుపతిరెడ్డి, టేకు తిరుపతి, పెంటమీది శ్రీనివాస్, మహిళ సర్పంచుల కుటుంబ సభ్యులు తిరుపతి రెడ్డి, కుసుంబ సంపత్, నలువాల స్వామి, జెరిపోతుల తిరుపతి శాలువా కప్పి సన్మానించారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన ఫోరం అధ్యక్షురాలి వార్తలు చెల్లుబాటు కాదని, సంజీవరెడ్డిని ఫోరం అధ్యక్షుడిగా కొనసాగిస్తారని బిగుల్ల మోహన్ పేర్కొన్నారు.

మహిళా సర్పంచుల కుటుంబీకుల ద్వంద్వ వైఖరి

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిపై అసంతృప్తితో పలువురు సర్పంచులు, మహిళ సర్పంచుల కుటుంబ సభ్యులు ద్యావనపల్లి మంజులను గురువారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా ఎన్నుకుని శుక్రవారం ఉదయం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సర్పంచులు, మహిళ సర్పంచుల కుటుంబ సభ్యులు ద్వంద్వ వైఖరి అవలంబించి శుక్రవారం సాయంత్రం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుగా సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుని శాలువాతో సన్మానించారు. మహిళా సర్పంచుల తీరుపై అధిష్టానం సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ-సిద్దిపేట

సేంద్రియ వ్యవసాయం గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి అన్నారు. శుక్రవారం సస్యభారత్‌లో భాగంగా శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్-3 విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన చేశారు. సేంద్రియ వ్యవసాయం ఎలా చేయాలో రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి నాట్లు వేశారు. రైతులతో ఆటపాటలతో గడిపారు. రైతులు తమవెంట తెచ్చుకున్న పండ్లు, పిండివంటలను విద్యార్థులకు కానుకగా అందజేశారు. శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్-శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ లక్ష్మీ నాయుడు, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సివిల్ ఇన్చార్జ్ హనుమాన్, ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సరిత, ఏ ఓ రాము, పీఈటీ విజయ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య, పంచాయతీ, మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కంటి వెలుగు స్క్రీనింగ్‌ను మొబలైజేషన్ ప్రణాళికతో ప్రాపర్‌గా చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతీరోజు కనీసం 250 మందిని, పట్టణ ప్రాంతంలో 300 మందిని స్క్రీనింగ్ చేయాలన్నారు. క్వాలిటీ స్క్రీనింగ్ జరగాలన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రీడింగ్ అద్దాలు అవసరమైన వారికి వెంటనే ఇస్తున్నారని, ప్రిస్క్రిప్షన్ గ్లాసులు వచ్చాయని, ఎలాంటి జాప్యం లేకుండా ఆయా ప్రిస్క్రిప్షన్ అద్దాలు లబ్దిదారులకు అందజేయాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. హెల్త్ ఇండికేటర్స్ లో పర్ఫామెన్స్ ఎప్పటికప్పుడు సమీక్షించుకో వాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేషన్తో ఆయా పారామీటర్స్‌లో పర్ఫామెన్స్ ఇంప్రూ చేసుకోవాలన్నారు. అనీమియా ఉన్న గర్భిణులను గుర్తించి, అనీమియా తగ్గించి సుఖ ప్రసవం జరిగేలా చూడాలన్నారు. ప్రసవాలకు సంబంధించి ప్రాపర్‌గా అప్డేట్ చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 85 శాతం కన్నా తక్కువ ఉండరాదని స్పష్టం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమీక్షలో మెడికల్ ఆఫీసర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌లు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మెగా క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-మర్కుక్



గ్రామీణ ప్రజలకు ప్రయివేట్ హాస్పిటల్ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం హర్షణీయమని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్, గజ్వేల్ ఐఎంఏ వైద్యులు సంయుక్తంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ప్రజ్ఞా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాన్సర్, జనరల్ వైద్య శిబిరాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదసు శ్రీనివాస్, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ వైద్యా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ, ఈసీజీ, స్కానింగ్, వివిధ రకాల రక్త, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ ఐఎంఏ డాక్టర్లు లింగం,శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ప్రజ్ఞా ప్రెసిడెంట్ డా.ఎం.శ్రీనివాస్,పాస్ట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, ట్వినింగ్ చైర్మన్ పరమేశ్వరాచారి, సత్యనారాయణ, సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, ఉపసర్పంచ్ అంజనేయులు, డాక్టర్లు శశిశ్రీ, అశాజ్యోతి, శ్రీనివాస్, ఎంపీవో రాజలింగం, నాయకులు సంతోష్, బిక్షపతి తదితరులున్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన బాలిగారి వెంకటయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందిన విషయం తెలుసుకొని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. సల్ల స్వామి, చెంద్రం, బాళిగారి కృష్ణ, మల్లేషం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలు వచ్చే వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేత

- సమయమన్నా చెప్పాలని రైతుల వేడుకోలు



నవ తెలంగాణ - సిద్దిపేట

గతంలో 24 గంటలు ఉచితంగా ప్రభుత్వం త్రీఫేస్ కరెంట్ సరఫరా చేసేవారు. సిద్దిపేట జిల్లాలో త్రీఫేస్ కరెంటు సరఫరాలో నాలుగైదు రోజుల నుంచి ఇబ్బందులు వస్తున్నాయి. రాష్ట్రస్థాయి అధికారుల నుంచి ఆదేశాల వచ్చే వరకు సిద్దిపేట జిల్లాలో త్రీఫేస్ కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజూ రాష్ట్రస్థాయి అధికారుల నుంచి ఆదేశాల వచ్చిన తర్వాతనే త్రీఫేస్ కరెంట్ సరఫరా చేస్తున్నారు. కొన్ని నెలల నుంచి సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు సింగల్ ఫేస్ కరెంట్ మాత్రమే సరఫరా చేసి, మిగిలిన 20 గంటలు త్రీఫేస్ కరెంటు సరఫరా చేసేవారు. వారం రోజులుగా త్రీఫేస్ కరెంటు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

అంతరాయంతో అవస్థలు

ఉదయం సమయంలో త్రీ పేజ్ కరెంటు ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నీళ్లు పెట్టడానికి రాత్రిపూట రైతులు పొలం బాట పడుతున్నారు. గతంలో మాదిరిగా రాత్రిపూట బోర్ల వద్దనే నిద్రించాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. ఉదయం పూట పశువులకు నీరు పెట్టడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. రోజూ ఒకే సమయంలో ఉదయం పూట సరఫరా చేయాలని, ముందస్తుగా విద్యుత్ శాఖ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం లేకపోవడంతో పనులను మానుకొని విద్యుత్ రాకకోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా ఒకే సమయంలో రోజూ విద్యుత్ త్రీ పేజ్ సరఫరా చేయాలని, తమకు ముందు సమాచారం ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నారు.

రైతుల ధర్నాలు

త్రీ పేజీ సరఫరాలో అంతరాయం కారణంగా చాలా కాలం తర్వాత రైతులు సబ్ స్టేషన్ల ముందు, రోడ్లపై రైతులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని మిరుదొడ్డి, బెజ్జంకి, నంగునూరు మండలాల్లో గల సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేశారు.

పంట నష్టానికి పరిహారం చెల్లించండి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

కౌలు భూమిలో సాగు చేసిన పంటను ధ్వంసం చేసిన వారు నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడతానని రైతు గొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు శ్రీనివాస్ పంట పొలాన్ని ఇటీవల పలువురు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బాధితుడు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కౌలు భూమిని నమ్ముకొని జీవనం గడుపుతున్నానని తెలిపారు. చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను ధ్వంసం చేయడంతో పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేదన్నారు.

పరిహారం చెల్లిస్తాం

పంటను ధ్వంసం చేసిన విఠల్‌రెడ్డిని ఈ విషయంపై వివరణ కోరగా నష్టపోయిన పంట పరిహారాన్ని రైతుకు న్యాయంగా చెల్లిస్తామని తెలిపారు. రైతుకు అన్యాయం చేసే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు. కొందరు కావాలని ఈ విషయాన్ని రాజకీయం చేశారని పేర్కొన్నారు. ఇంతటితో ఈ సమస్య ముగిసిపోతుందని ఆశిస్తున్నానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ -చిన్న శంకంపేట

బైకును డీసీఎం ఢీకొ ట్టడంతో యువకుడు అక్కడే కక్కడే మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా చిన్న శం కరంపేట మండలంలో శుక్రవారం చోటు చేసు కుంది. మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన రావణ పోయిన శ్రీకాంత్(25) బైకుపై శంకరంపేట వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో శంకరంపేట శివారులో గల ఆకులవారి కుంట వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం బైకును ఢీకొట్ట డంతో శ్రీకాంత్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహానికి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ మార్చురీకి తరలిం చారు. ఎస్సై సుభాష్‌గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నుంచి శ్రీనివాస్‌రెడ్డి సస్పెషన్

నవతెలంగాణ-బెజ్జంకి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో మండలంలోని గూడెం గ్రామానికి చెందిన దేవా శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.

గుండెపోటుతో సీపీఐ(ఎం) నాయకుడి తండ్రి మృతి



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పాత దొమ్మాట గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మాజీ కార్యదర్శి దప్పు యాదగిరి తండ్రి మల్లయ్య(70) శుక్రవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండకింది అరుణ్ కుమార్, బోయిని మల్లేశం, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి వంకాయల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన వారికి కళ్లద్దాలు: ఎమ్మెల్సీ

నవతెలంగాణ-మర్కుక్

మానవుని శరీర భాగాలన్నింటిలో అతి ముఖ్యమైనవి కళ్లని, మనిషి ఏం చేయాలన్నా చూడాలన్నా కళ్లే ముఖ్యమని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, ఉపసర్పంచ్ అంజనేయులు, డాక్టర్లు శశిశ్రీ, అశాజ్యోతి, శ్రీనివాస్, ఎంపీవో రాజలింగం, అప్తామాలిస్ట్ వికాస్, డీఈవో గణేష్, వైద్య సిబ్బంది తదితరులున్నారు

నవ తెలంగాణ - సిద్దిపేట : ఉచితంగా అద్దాలు, మందులు లభిస్తున్నాయని, కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రిస్కిప్షన్ అద్దాలను(దూరపు చూపు అద్దాలను) పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి కాశినాథ్, మంత్రి హరీశ్ రావు ఓఎస్డీ బాలరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ ఎడ్ల అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని గోవిందా పూర్‌లో సర్పంచ్ గుడిసె మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ అన్ని శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా యువత ప్రజలను చైతన్య పరచాలన్నారు.

కార్యక్రమంలో ఉపసర్పంచి భాస్కర్ కంటి వెలుగు నిర్వహణ డాక్టర్ జహీరోదీన్, సూపర్వైజర్ శ్రీనివాస్, పి హెచ్ ఎం గీతా భవాని ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







అధికార భాష అమలుపై సమీక్ష




నవతెలంగాణ-సంగారెడ్డి

అధికార భాషల అమలుపై సమీక్షా సమావేశాన్ని లీడ్ జిల్లా మేనేజర్ డి.గోపాల్‌రెడ్డి అధ్యక్షతన సంగారెడ్డిలోని కెనరా బ్యాంక్ ఎల్‌డిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్య సంస్థల్లో ఓఎల్ అమలు తీరును సమీక్షించారు. భారత ప్రభుత్వం ఓఎల్ విధానాన్ని తప్పకుండా అమలు చేయాలని సూచించారు. హిందీ మన అధికార భాషని రోజువారి పనిలో హిందీ వాడకాన్ని పెంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కమిటీ సభ్యులు కార్యదర్శి రవికుమార్ సేన హాజరైన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికార భాష గరిష్టంగా అమలు చేయడానికి సభ్యులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓఎల్ వర్క్ షాప్ పోటీలు మరియు అనేక ఇతర హిందీ సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడానికి కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. తదుపరి సమీక్ష సమావేశం ఆగస్టులో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2

సంగారెడ్డి

శనివారం 11 ఫిబ్రవరి 2023



జోగుపేట కేం బ్రిడ్జి పాఠశాలలో టీచర్స్ డే



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని కేం బ్రిడ్జ్ పాఠశాలలో శుక్రవారం టీచర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా నిహారిక, డీఈవోగా శాన్విత, ఎంఈఓగా హారిక, కలెక్టర్‌గా శైలజ, డిప్యూటీ యోగా వేదశ్రీ, విద్యాశాఖ మంత్రిగా అనాజ్ ఆర్గెడిగా అఫ్ రోజ్ పాఠశాల కరస్పాండెంట్‌గా వైష్ణవి, డైరెక్టర్‌గా శిరీష, జెడ్పీ చైర్మన్‌గా నిక్షిత్ మరియు ఉపాధ్యాయులుగా కీర్తన, శ్రీచరణ, వీర సాయి, అక్షయ్ వేదశ్రీ, హరిప్రియ, వర్షిని, శరణ్య, కీర్తనలు వ్యవహరించి చక్కటి ప్రతిభ కనపరిచారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, కరస్పాండెడ్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు వజ్యోద్దీన్, భవాని, రేఖ అభినందించి, బహుమతులను ప్రదానం చేశారు.

శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠాన్ని సందర్శించిన ప్రముఖులు



నవతెలంగాణ-సదాశివాపేట

తంగడపల్లి శ్రీ కోటి బిల్వలింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర స్వామి ఆశ్రమాన్ని శ్రీమత్ జగద్గురు, 1008 కాశీ జ్ఞానపీఠ సింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ డాక్టర్ మల్లికార్జున విశ్వరాధ్య, శివాచార్య మహా స్వాములు శుక్రవారం సందర్శించారు. కాగా వారిని లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి అలిశెట్టి జయప్రకాష్ సన్మానించారు.

చెర్లగూడెంలో శివలింగ దేవతా ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-కంది

మండలంలోని చెర్లగూడెం గ్రామంలో శుక్రవారం శివలింగ దేవత ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సంలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లరెడ్డి, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి జాతరకు రూ.20వేల విరాళం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఖాజిపల్లిలో గల మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవాలకు కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ రూ.20,000 విరాళాన్ని అందజేశారు. వెంకటేష్, నర్సింహా,హకీమ్,గణేష్, శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, మల్లేష్, కుమార్ పాల్గొన్నారు.

తంగేడిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని తంగేడిపల్లి గ్రామంలో రెండో విడతలో భాగంగా కంటి వెలు గు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జి. సరస్వతి సిద్దన్న మాట్లాడుతూ .. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ మానస, సెక్రటరీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ నర్సింలు,ఉపసర్పంచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా తంజీ మే ఇన్సాఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సదాశివపేట

ఆల్ ఇండియా తంజీ మే ఇన్సాఫ్ సదాశివపేట నూతన కమిటీని జిల్లా కార్యదర్శి ఎం.డి షఫీ అహ్మద్ సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆబిద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా అయూబ్, కార్యదర్శిగా అబ్దుల్, సహకార్యదర్శిగా కలీం, కోశాధికారిగా జమీర్, ముఖ్య సలహాదారులుగా వాజిద్, కమిటీ సభ్యులుగా హాజీ మహబూబ్ అలీ, మహమ్మద్ యూసుఫ్, మొహమ్మద్ మోసిన్, మెకానిక్ ఆబిద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆఫీస్ మాట్లాడుతూ పట్టణంలో మైనార్టీ సమస్యలపై నిరంతరం ఈ కమిటీ పని చేస్తుందన్నారు. తనకు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

రేజింతల్‌లో ప్రజాగోస-బీజేపీ భరోసా



నవతెలంగాణ-సదాశివాపేట

ప్రజాగోస-బీజేపీ భరోసా బూత్ సమావేశాన్ని శుక్రవారం సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే, సంగారెడ్డి అసెంబ్లీ కన్వర్ పోచారం రాములు హాజరయ్యారు. వారితోపాటు బీజేపీ మండల అధ్యక్షుడు అంబదాస్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్, బీజేపీ యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

కురుమ సంఘం జిల్లా కార్యదర్శిగా కృష్ణయ్య



నవతెలంగాణ-హత్నూర

సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బూరు గడ్డ పుష్ప నాగేష్ యాదవ్ సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసుగారి కృష్ణయ్యను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా తనపై నమ్మకంతో నియమించినందుకు కురుమ సంఘం జిల్లా నాయకులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కురుమ సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, జాతీ చైతన్యం కోసం జాగృతి చేస్తూ నిరంతరం కురుమల సమాజం కోసం పాటుపడతానన్నారు.

కాసాలలో 36వ హజ్రత్ సయ్యద్ ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామ శివారులో గల హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ దర్గా 36వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆ సంఘం కార్య నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న గంధం, 18న దీపారాధన, 19న కత్మఖురాన్ జియరత్ ఫతిహ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారని.. వారందరికి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉర్సు ఉత్సవాలకు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-జోగిపేట

క్రీడల్లో గెలుపోటములు సహజమని జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆందోల్ తాలుకా స్థాయి కబడ్డీ పోటీలు అందోల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ క్రీడల్లో మొత్తం 30 జట్లు పాల్గొన్నాయి. మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, అందోల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, పిఈటి, వి బి . శ్రీనివాస్, కనకరాజు, యాదయ్య ఆర్గనైజింగ్ సభ్యులు తరుణ్‌రాజ్, వినయ్, మల్లేశం, అక్షయ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జోగిపేట

గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం.. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వేతన సవరణకు బడ్జెట్‌లో మంత్రి హరీశ్‌రావు నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం అందోలు మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఏపీఎం మాణిక్యం, పుల్కల్ ఏపీఎం శివలక్ష్మి, సీసీలు ఈశ్వరయ్య, మల్లేశం, జనార్దన్, విఠల్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి

- ఈనెల 18 లోగా 50 శాతం లేబర్ మొబలైజేశన్ కావాలి
- జిల్లా కలెక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీలు, డీఎల్‌పీఓలు, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజకవర్గాల ఎంపీఓలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రెటరీలతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ కింద ప్రతీ గ్రామంలో ఆక్టివ్ లేబర్లో 50 శాతం లేబర్‌ను మొబలైజేషన్ చేయాలని స్పష్టం చేశారు. ఎన్ఎంఎంఎస్ ఆప్‌లో మొబైల్ ద్వారా లేబర్ ఫొటోస్‌తో అటెండెన్స్ అప్లోడ్ చేయాలని సూచించారు. చేసిన పనికి సంబంధించి ప్రాపర్‌గా రికార్డు చేయాలన్నారు. అప్పుడే కూలీలకు సరైన కూలీ వస్తుం దన్నారు. పే ఆర్డర్స్ జనరేట్ చేయాలని సూచించారు. ఈజీఎస్ కింద ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులు శల్ఫ్‌లో ఉండాలన్నారు. లేబర్ పనిచేయగలిగిన పనులు గుర్తించాలన్నారు. శ్రమ శక్తి సంఘాలతో చర్చించి, టెక్నికల్ అసిస్టెంట్‌తో అంచనా చేయించి ప్రతిపాదనలు పంపితే మంజూరు ఇస్తారన్నారు. శ్రమ శక్తి సంఘాల వారిగా పనులు గుర్తించడంలో ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈనెల 18 లోగా 50 శాతం లేబర్ మొబలైజేశన్ కావాలని తెలిపారు. గ్రామపంచాయతీకి ఆదాయ వనరుగా టాంకర్, ట్రాలీ మారాలన్నారు. ప్రతీ శుక్రవారం మొక్కలకు నీరు పట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో వారంలో కనీసం 10 ట్యాంకర్లు వినియోగించాలని, ట్యాంకర్ ద్వారా ఆదాయం రావాలని, ప్రతివారం నివేదికను డిఆర్డిఓకు అందించాలని సూచించారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలన్నారు. అర్హత గల ఆసరా పింఛన్‌దారులు ఎవరూ మిగిలిపోరాదని, అలాంటి వారిని గుర్తించి వివరాలు సమర్పించాలని సూచించారు. నర్సరీలలో నాణ్యమైన విత్తనాలు పెట్టాలని, తొందరగా మొలవాలని, ఎక్కడైనా మొలకెత్తనట్లైతే, వాటి స్థానంలో నారు తీసుకువచ్చి పెట్టాలన్నారు. ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, సెగ్రీ గేషన్ జరగాలని, తడి చెత్త తో కంపోస్ట్ ఎరువు తయారు కావాలని, తడి పొడి చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూ ర్చాలన్నారు. వచ్చిన ఆదాయంలో పంచాయతీ కార్మికులకు అవసరమైన నూనె, సబ్బులు తదితర వస్తువులతో కిట్ ఇవ్వాలని సూచించారు. స్మశానవాటికలు, వైకుంఠ రథాలు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల చుట్టూ బయోఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. 18 ఏండ్లు పైబడిన అందరికీ కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేయించాలని, గ్రామపంచాయతీలలోని అర్హులకు కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డీఆర్‌డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు పీడీలు, డిఎల్‌పిఓ లు, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజకవర్గాల లోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



యువతరం క్రీడలపై ఆసక్తి చూపాలి

నవతెలంగాణ-సదాశివపేట

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని.. యువతరం క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని మన బిన్ ఫౌండేషన్ చైర్మెన్, ప్రముఖ న్యాయవాది మొకిం సాహెబ్ అన్నారు. మన బిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి శుక్రవారం దర్గా మినీ స్టేడియంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సాహెబ్, ఫరీఫలు మాట్లాడుతూ.. కీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు రూ.50 వేల నగదు అందజేశారు. ఉస్మాన్, మునిపల్లి రమేష్, కాజా పాషా, తదితర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గీతంలో విజయవంతంగా ముగిసిన కార్యశాల



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆర్ ప్రోగామింగ్‌ను ఉపయోగించి డాష్ బోర్డు భావన రుజువు చేసే విద్యార్థుల ప్రాజెక్టును శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రంలోని యోగ్యతాభివృద్ధి విభాగం 'ఆర్ ప్రోగ్రామింగ్ అండ్ పెథాన్'పై ఏర్పాటు చేసిన ఈ కార్యశాలలో, హైదరాబాదలోని షిషన్ ల్యాబ్స్ సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ పి. అంజనా నారాయణ ముఖ్య శిక్షకురాలిగా పాల్గొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యశాలలో విద్యార్థులు తమ అకడమిక్ ప్రాజెక్టుల కోసం వెబ్ అప్లికేషన్ డ్యాష్ బోర్డులు, ఆర్, పెనీ, బీఎస్ 4 డ్యాష్, ప్యాకేజీలను ఉపయోగించి సోషల్ మీడియా పేజీని అభివృద్ధి చేశారు. ఆ పోస్టు కింద వ్యాఖ్యలను కూడా చేసే వీలు కల్పించారు. అంజనా మార్గదర్శనంలో విద్యార్థులంతా వెబ్ అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి, వెబ్ సైట్ నిర్వహణకు, ప్రాజెక్టు వర్కులు చేయడంపై అవగాహన ఏర్పరచుకున్నారు. ఉద్యోగ ఇంటర్వ్యూల సమయంలో ఈ అనుభవం విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. వాస్తవ (రియల్ చెమ్) ప్రాజెక్టులను ఎలా తనిఖీ చేయాలి, వాటిని ఎలా నిర్వహించాలి, ఎలా అమలు చేయాలి అనే వాటిపై కూడా అంజన మార్గదర్శనం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతా రామయ్య, కెరీర్ గైడెన్స్ కేంద్రం. సంచాలకుడు డాక్టర్ వేణుకుమార్ నాతి, యోగ్యతాభివృద్ధి సంచాలకురాలు డాక్టర్ రోజీనా మాథ్యూ, సీఎస్ఈ శ్రీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఫణికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యశాలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి. రవితేజ, డి.శ్రీనివాస రావులు సమన్వయం చేశారు. ఖాన్, ఆయన సహచర బృందం గీతంలోని శివాజీ ఆడిటోరియంలో చేసిన రాజస్థానీ జానపద సంగీతం ఆహూతులందరినీ ఉర్రూతలూగించింది. మానవాళికి దేవుడిచ్చిన వరం సంగీతం అనేది ఆ బృందం నిరూపించింది. పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, రాజస్థాన్ జానపద కళాకారులను ప్రశంసలతో ముంచెత్తారు. గీతం-స్పిక్ మాకే హెరిటేజ్ క్లబ్, స్టూడెంట్ లెఫ్ట్ డైరెక్టరేట్, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సెస్ (జీఎస్ హెచ్ఎస్ లు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించాయి.

టి.బి రహిత గ్రామాలుగా మారుద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని గ్రామాలన్నింటినీ టి.బి రహిత గ్రామాలుగా మారుద్దామని జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ ఎల్లయ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం వివిధ గ్రామాల కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో టి.బి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముందుగా సంగారెడ్డి మరియు పటాన్చెరువు పరిధిలోని వివిధ కార్యదర్శులకు శిక్షణా తరగతులను జిల్లా టి.బి నివారణ విభాగం మరియు టీబి అలర్ట్ ఇండియా 'బ్రేకింగ్ ద బారియర్స్' ప్రాజెక్టు, సంబంధిత ఎంపీడీవోల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా టి.బి నివారణ అధికారిని డాక్టర్.రాజేశ్వరి టి.బి పట్ల అవగాహన కల్పిస్తూ జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేశారు. 'బ్రేకింగ్ ద బారియర్స్' ప్రాజెక్టు లీడ్ పి.పురుషోత్తం మాట్లాడుతూ.. టి.బి రహిత గ్రామాలుగా చేయటానికి తాము చేపట్టిన కార్యక్రమాల గూర్చి తెలియజేశారు. గ్రామస్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలను గూర్చి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్ వి.సురేష్ మోహన్, డీఆర్‌డిఓ సిహెచ్. శ్రీనివాసరావు, ఎంపీడీఓలు, ఏపీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సముచిత గౌరవం కల్పిస్తున్న సీఎం

- మండలి డిప్యూటీ చైర్మెన్‌గా బండ ప్రకాష్‌కు అవకాశం కల్పించడం శుభపరిణామం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తూ సముచిత గౌరవం ఇస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ పేరును ఖరారు చేయడంపై మధు సంతోషం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా డిప్యూటీ చైర్మెన్ కానున్న బండ ప్రకాశ్‌ను శుక్రవారం నీలం మధు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు. జలవనరుల్లో చేపల పెంపకం కోసం ప్రభుత్వం ఉచితంగా పిల్లలను అందిస్తున్నదని గుర్తు చేశారు. బండ ప్రకాశ్‌ను డిప్యూటీ చైర్మెన్ చేయడం ద్వారా మరోసారి సీఎం కేసీఆర్ ముదిరాజలపై తన ప్రేమాభిమానాలను చాటుకున్నారన్నారు. తాను ఎంతగానో అభిమానించే ప్రకాశన్నకు పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. వంద శాతం ముదిరాజ్ లు బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ సారథ్యంలో తిరిగి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని మధు ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యం, మంత్రి హరీశ్‌రావు పర్యవేక్షణలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, ముదిరాజ్‌ల నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయఢంకా మోగిస్తుందన్నారు. బండ ప్రకాశ్ మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నుకుంటున్న సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీహెచ్ వెంకటేష్, నారా బోయినశ్రీనివాస్, సుధాకర్, సురేష్, సతీష్, కుమార్, విష్ణువర్ధన్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, మనిదీప్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించాలి



నవతెలంగాణ-జోగిపేట

ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు బాగా చదువుకొని కష్టపడి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోవింద రామ్ సూచించారు. జోగిపట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కొమ్ము రజిత అధ్యక్షతన వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక నిధులు ప్రవేశపెడుతున్నదని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకో వాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా అంశాల్లో విద్యా ర్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహువ ంతులను ప్రదానం చేశారు. విశ్రాంత అధ్యాపకురాలు షమీం సుల్తానా, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యా ప కులు, సుజాత, శ్రవణ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, విట్టల్, శ్రీనివా స్, మల్లేశం, అనిత, ప్రసన్నలక్ష్మి, నాగరాజు, రషీద్ పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న టీపీసీసీ నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాల్లో శుక్రవారం జరిగిన పలు శుభకార్యాలకు టీపీసీసీ నాయకులు వై.నరోత్తం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గోకుల్ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన న్యాల్‌కల్ మండలంలోని చీకుర్తి మాజీ సర్పంచ్ పట్లోళ స్వరూపా రాణి, శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడి వివాహానికి, జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఎస్.అంజిరెడ్డి ఏఎస్ఐ కుమార్తె వివాహానికి, పట్టణంలోని శేట్కార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఐడీఎస్ఎంటి కాలనీకి చెందిన జగన్ వివాహానికి, జహీరాబాద్ పట్టణంలోని బసవేశ్వర మండపంలో జరిగిన సంతోష్ పాటిల్ కూతురు నామకరణోత్సవంలో (డోలారోహణం), జహీరాబాద్ మండలం లచ్చానాయక్ తాండాలో జరిగిన శివరాం కూతురు వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఆయా వేడుకల్లో ఆయనతోపాటు కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్‌లు సక్రమంగా చెల్లించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

కార్మికుల వేతనాల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్‌లు కట్ చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వం మాత్రం వాటిని జమ చేయకపోవడం సరికాదని.. ఇలానే కంటిన్యూ అవుతూ పోరాటాలు తప్పవని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సింలు మాట్లాడుతూ.. గతంలో కూడా కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ, పీఎఫ్‌ల విషయంలో రూ.కోటి యాభై లక్షల ఫ్రాడ్ జరిగిందని.. దాంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. మరోసారి అలాంటి తప్పిదాలు జరగకుండా ఉండాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్‌లు జమ కాకపోవడంతో కార్మికులకు అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఆసుపత్రి వర్గాలు పట్టించుకోవడం లేదని.. దీంతో తిరిగి ఇంటికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతంలో నుండి పిఎఫ్, ఈఎస్ఐ ప్రతినెలా కటింగ్ అవుతానే ఉన్నా.. అధికారులు ఎందుకు సక్రమంగా కట్టడం లేదని ప్రశ్నించారు. అదే విదంగా పర్మినెంట్ కార్మికులకు యూనిఫామ్‌లు ఇచ్చారని.. అయితే కుట్టు కూల్లు మాత్రం ఎందుకు ఆలస్యం చేసున్నారో అధికారులు చెప్పాలన్నారు. వెంటనే ఇవ్వాలి వారికి రావలసిన సలందర్, జీతం వేయాలన్నారు. నరేష్, సురేష్, బాబు, పెంటయ్య, రాజు, శ్రీదర్, ప్రశాంత్, సమ్మమ్మ, ఉమేష్, శశికల, దనెల్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎస్‌బీ' ఉపయోగించే విధానంపై అవగాహన



నవతెలంగాణ-హత్నూర

పీఎస్‌బీ(భాస్వరాన్ని కలిగించే బ్యాక్టీరియా) రసాయనాన్ని ఉపయోగించే విధానంపై వ్యవసాయ సంచాలకులు ఏడిఏ అరుణ శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం గ్రామ రైతు చిలిపిచెట్టి మొగులయ్య వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ.. మాగిన పశువుల పేడలో పిఎస్బి మిశ్రమాన్ని కలిపి 48 గంటల నీడ ప్రాంతంలో ఉంచాలన్నారు. అనంతరం ఈ పిఎస్‌బీ కలిపిన పేడ ఎరువును పొలములో చల్లుకోవాలన్నారు. దీంతో భూమి లోపల అలభ్య స్థితిలో ఉన్న భాస్వరం లభ్యస్థితిలోకి మారి మొక్కకు అందుతుందన్నారు. భూమి లోపల లఘు పునరుత్పత్తి జరిగి భూమి సారవంతం అవుతుందన్నారు. పిఎస్‌బిని క్రమంగా పైన తెలిపిన విధంగా మూడేండ్ల వరకు ఉపయోగిస్తే డీఏపీ రసాయనం వేయనవసరం లేదన్నారు. అంతేకాకుండా పిఎస్బితో పైరుకు ఎక్కువగా పిలకలు ఎదిగి రైతులకు మంచి దిగుబడి ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి, రైతులు సాయిలు, లక్ష్మణ్, మొగులయ్య, పోచయ్య, నవీన్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందోల్, జోగిపేట మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ ప్రవీణ సంతోష్ అన్నారు. శుక్రవారం వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అంధత్వ నిర్మూలన కోసం పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, చేనేత మాజీ చైర్మన్ పడిగే సత్యం, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికే ప్రజాగోస-బీజేపీ భరోసా



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికే ప్రజా గోస-బీజేపీ భరోసా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకులు అశ్వద్ధామ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల శక్తి కేంద్ర ఇంచార్జ్ నారాయణదాసు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఇస్నాపూర్‌లో ప్రజా గోసా -బీజేపీ భరోసా పేరిట స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు, ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ అశ్వద్ధామ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సైందర్ రెడ్డి, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కోఆర్డినేటర్, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్, కోఆర్డినేటర్లు గోదావరి అంజిరెడ్డి.ఎడ్ల రమేష్, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్వద్ధామరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రజా గోసా-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తారీఖు నుండి 25వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 11000 వేల శక్తికేంద్రాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రభుత్వంపై మండి పడ్డారు. ప్రతి బూత్ లో సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి పై ప్రజల్లోకి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కోఆర్డినేటర్ గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లతో కేసిఆర్ ఖేల్ ఖతం అవడం ఖాయమన్నారు. గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ కేసిఆర్‌ను గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిల పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, రాష్ట్ర ఓబిసి నాయకులు దేవేందర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర నాయకులు రవీందర్, జిల్లా నాయకులు సహదేవ్, వీరారెడ్డి, సుజాత, మండల ప్రధాన కార్యదర్శులు కావలి వీరేశం, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
శనివారం 11 ఫిబ్రవరి 2023



రూ.37 లక్షలతో పాఠశాల భవనానికి మరమ్మత్తులు

ఎంఈఓ బుచ్చా నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని రూ.37 లక్షలతో మరమ్మతులు చేయడం జరుగుతుందని ఎంఈఓ బుచ్చా నాయక్ తెలిపారు. శుక్రవారం ఏఈ స్వామి దాస్ ,గ్రామ సర్పంచ్ సురేష్ గౌడ్‌తో కలిసి పాఠశాల భవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో పాఠశాల భవన మరమ్మత్తులకు సుమారు రూ.37 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మరమ్మత్తులు చేసేందుకు టెండర్ సైతం వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల నాలుగు గదుల నిర్మాణం కోసం రూ.57 లక్షలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు మంజూరైన వెంటనే ఎకరం పొలంలో పాఠశాల గదులను నిర్మించడం జరుగుతుందన్నారు.

చల్మెడ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల బాధ్యతలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా వాసు గౌడ్, డీఈవోగా హర్షిత, ఎంఈఓగా అశ్విని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంగా మనోజ్ పిఈటిగా జశ్వంత్ విధులు నిర్వహించారు. అలాగే తరగతి ఉపాధ్యాయులుగా అక్షయ, శ్రీ హర్షిణి, తేజశ్రీ, సాత్విక, విజయ్, సుజన్, కార్తీక్, సాయినాథ్ రెడ్డి, వరుణ్, మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మోహన్ శర్మ, మమత, నవీన్ రత్నాకర్, శ్రీనివాస్, మమత తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలాపల్లిలో నర్సరీ పనులను ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో మొక్కలు బాగా పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు, నర్సరీలలో మొక్కల ఎదుగుదలపై ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎంపీఓ రియాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించిన వైద్యాధికారులు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్ద శంకరం పేట మండల పరిధిలోని జి. వెంకటాపూర్ నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారులు వికాస్, హర్షలు శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీసీ సిబ్బంది సంపూర్ణ, వెంకటేష్, సంతోష నాగమణి, స్వప్న సంజయ్ పాల్గొన్నారు.

బాధితునికి ఎల్ఓసి అందజేసిన సర్పంచ్



నవతెలంగాణ-చిన్న శంకంపేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన పులిగళ్ల పోచయ్య తండ్రి వెంకయ్య కాలు ఆపరేషన్ కోసం నిమ్స్ హాస్పిటల్ వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.95,000ల ఎల్ఓసిని మంజూరైంది. సర్పంచ్ మంచాల లక్ష్మణ్ చేతుల మీదుగా శుక్రవారం గ్రామపంచాయతీలో బాధితునికి ఎల్ఓసీని అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, సహకరించిన జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజుకు, బాధిత కుటుంబం తరపున గ్రామం తరపున సర్పంచ్ లక్ష్మణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ముగిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవత ప్రతిష్ట. మహోత్సవాలు

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో గల లాలు తండా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీరామ నారాయణ క్షేత్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవత ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత రెడ్డి దంపతులు, పి రామచందర్ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు హరి ప్రసాద్ శర్మ, హరికృష్ణ శర్మ మధుశ్రీ శర్మలు సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్ఠ. రాముని కళ్యాణం ధ్వజస్తంభం ప్రతిష్ఠ .పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తాలు హాజరై సీతారామ చంద్రులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత రెడ్డి, దంపతులు ఆలయ ధర్మకర్త పి రామచందర్ దంపతులతో పాటు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.


ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశం



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో బీజేపీ మండల ఇన్చార్జి శేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పక్కదోవ పట్టించి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీలను కోత విధిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సబ్సిడీలు ఎత్తివేసి రైతు రుణాలను బడా బాబుల కందిస్తున్నారని ఆరోపించారు. కాలేశ్వరం పేరుతో డబ్బులను పక్కతోవ పట్టించి వారి కుటుంబాలను బలోపేతం చేసుకుంటున్నారన్నారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్తాఫ్ మల్లేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క రాష్ట్రం మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణలో 24 గంటలు కరెంటు రైతు బీమా రైతుబంధు వంటి పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను పేరు మార్చి తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఫసల్ బీమా ఆస్మాన్ భారత్ వాటి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి పెద్ద గంగిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, నర్సాపూర్ ఇన్చార్జి ఋషి, జిల్లా నాయకుడు ఏ శ్రీనివాస్ గౌడ్, మండల ఇన్చార్జి రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాయ మాటలను నమ్మవద్దు : సినీ నటి కవిత



నవతెలంగాణ-నిజాంపేట

బీఆర్ఎస్ మాయా మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సినీ నటి కవిత అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ స్ట్రీట్ కార్నర్ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సినీ నటి కవిత హాజరయ్యారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసాలకు గురిచేస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను పూర్తిగా దోచుకుంటుందన్నారు. ముందస్తు ఎన్నికలు వస్తే బీజేపీని, నరేంద్ర మోడీ, బండి సంజయ్‌ల నాయకత్వాన్ని బలపరచాలన్నారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్ప గారి సుధాకర్ రెడ్డి, విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కాల్దేవ్ మధుసూదన్, జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి, సీనియర్ నాయకులు నవాత్ రాజు, నిజాంపేట మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మురళి, కార్యదర్శి శంకర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు బుర్ర సంతోష్ కుమార్ గౌడ్, శక్తి కేంద్రాల ఇన్చార్జి గజం రాజు , బూతు అధ్యక్షులు కనకరాజు, ఊడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

గ్రామాలలో బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి



నవతెంగాణ-పెద్దశంకరంపేట

గ్రామాలలో బూత్ స్థాయిలో బీజేపీ పటిష్టత కోసం కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విరోజిపల్లిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయిలో శక్తి కేంద్రాల వరకు బీజేపీని తీసుకువెళ్లాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎప్పుడైనా ఎన్నికలు వచ్చే పరిస్థితి ఉందన్నారు, వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మంగళి కృష్ణ, ఓబిసి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, బాబు రాథోడ్, కుమార్, కృష్ణ, వెంకట్, కిషన్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలి
- ఓపిలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రైవేటు ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతి మాసింగ్‌తో కలిసి మాత శిశు సంక్షేమ ఆస్పత్రిని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యటించి, అక్కడి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. సేవలు వినియోగించుకునేలా ఆశావర్కర్లు, ఏ.యెన్.ఏం.లు కృషి చేయాలని, సాధారణ కాన్పుల పట్ల అవగాహన కలిగించాలన్నారు. ఇక్కడ చూయించుకునే గర్భిణులు కూడా తోటి వారికి అవగాహన కలిగించి ప్రోత్సహించాలని సూచించారు. సమయానుకూలంగా శిశువులకు ఇమ్యూనైజేషన్ టీకాలు ఇప్పించాలని, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

ప్రతి విభాగం వినియోగంలో ఉండాలి

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందూనాయక్, కార్యనిర్వాహ ఇంజనీరు రవీందర్ రెడ్డిలతో కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. ప్రతి విభాగం వినియోగంలో ఉండాలని, అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ లో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది సమయ వేళలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని, బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం, ఆదివారం మాత్రమే స్కానింగ్ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెగ్యులర్ గా రేడియాలజిస్ట్ ఉండేలా చూడాలని, గైనకాలజిస్ట్ డాక్టర్ కూడా స్కానింగ్ చేయడంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, అత్యవసరమైతే తప్ప చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రెఫర్ చేయరాదన్నారు. అవసరమైన ఆక్సిజన్ నిలువలు ఉన్నాయా అని ఆరాతీశారు. ఎక్స్ రే, ఫీడింగ్ సెంటర్ వంటి కొన్ని విభాగాలు మూసి ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ఆసుపత్రికి వస్తున్నానని ముందస్తుగా సమాచారమిచ్చినా పరిస్థితి ఇలా ఉందంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో ఉన్న సిబ్బంది వివరాలు వెంటనే అందజేయాల్సిందింగా డా. చంద్రశేఖర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, తహశీల్దార్ శ్రీనివాస్, డా. శివదయాళ్ తదితరులు ఉన్నారు.

జన సందోహం మధ్య సాగిన బగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

- అమ్మవారి నామస్మరణతో మార్మోగిన శివ్వంపేట పరిసరాలు
- బగలాముఖి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- తరలి వచ్చిన అశేష భక్త జనవాహిణి
- భక్తులకు ఇబ్బందులు లేకుండా బగలాముఖి ట్రస్ట్ ఏర్పాట్లు
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో అమ్మవారి ఉపాసకులు, బగలాముఖి ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వేదపండితులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, దర్శనం వెంకన్న శర్మ ఆధ్వర్యంలో దాతల విరాళాలతో నూతనంగా నిర్మించిన అత్యంత శక్తి పీఠాలలో ఒకటైనా బగలాముఖి శక్తిపీఠంలో గత మూడు రోజుల నుంచి అంగరంగ వైభవంగా సాగుతున్న బగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల 10 నిముషాలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తజన సందోహం.. ఎక్కడ చూసిన జనమే.. అమ్మవారి జయ జయ ధ్వానాల మధ్య బగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల అమ్మవారి ప్రథమ పూజ, హరిద్రార్చన, పసుపుతో అమ్మవారికి అభిషేకం, వివిధ పుష్పాల దండలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

హాజరైన ప్రముఖులు

అమ్మవారి అలంకరణ అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి - సుజాత దంపతులు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఒంటెరు ప్రతాప్ రెడ్డి, స్థలదాతలు పబ్బ స్వరూప- రమేష్ గుప్త, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ దంపతులకు అమ్మవారి మొదటి దర్శన భాగ్యం కల్పించారు. బగలాముఖి అమ్మవారి దర్శనంతో పులకించిపోయిన భక్తుల అమ్మవారి నామస్మరణతో శివ్వంపేట గ్రామ పరిసరాలన్ని మార్మోగిపోయాయి. ఊరు ఊరంతా పండగల అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.

భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు

అమ్మవారి విగ్రహ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బగలాముఖి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని రకాలుగా సౌకర్యలను కల్పించడం జరిగినది. పబ్బ మహేష్ గుప్త (పీఎంజీ) యువసేన సభ్యులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వాలంటీర్లుగా ఉండి ప్రతిష్ఠ కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు అన్ని రకాలుగా సేవలందించారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ అమ్మవారి శక్తిపీఠం స్థాపన, అమ్మవారి మహత్యం, నిర్మాణానికి సహకారం అందించిన దాతలు, అందించిన విరాళాల గురించి అమ్మవారి సమక్షంలో వివరించారు. అమ్మవారి దర్శనం అనంతరం బగలాముఖి ట్రస్ట్ తరుపున భక్తులకు అమ్మవారి ప్రసాద బ్యాగులను అందజేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ దంపతులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజానర్సింహా - పద్మిణి దంపతులు, ఎంమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్రసాద్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రాజా రమణగౌడ్, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు వంజరి కొండల్, పెద్దగోని హరిశంకర్ గౌడ్, నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, అధికారులు, ఆయా గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



రైతు బజార్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్ష్ షా

నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైతు బజార్ నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలాఖరు నాటికీ అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో నిర్మిస్తున్న రైతు బజార్ నిర్మాణ పనులను, దుకాణ సముదాయాలు, పార్కింగ్ ప్రాంతాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే కూలీలను రెట్టింపు సంఖ్యలో పెట్టుకోవాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. దుకాణాలను పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ కార్యదర్శి, డీఎస్పీ సైదులు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష్మీనరసింహస్వామి జాతరకు హాజరైన ఇఫ్కో డైరెక్టర్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని వెంకటా పూర్, చేగుంట మండల పరిధిలోని, బోనాల కొండాపూర్, గ్రామాల శివారులో వెలసిన సింగరాయకొండ వద్దజరిగే లక్ష్మీనరసింహ స్వామి జాతరకు వెంకటాపూర్ గ్రామంలో ఎడ్లబండ్లకు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.సర్పంచ్ అనిల్ కుమార్ దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, వెంకటాపూర్ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధ రాము లు, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కల్వకుంట పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ బాల్రెడ్డి బీఆర్ఎస్ నాయకులు దయాకర్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మావురం రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

బగలాముఖి శక్తిపీఠం ట్రస్ట్‌కు రూ.51 వేల విరాళం

సేవారత్న అవార్డు గ్రహీత లకావత్ రమేష్ నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్

బగలాముఖి శక్తిపీఠం ట్రస్ట్ కు రూ.51 వేల విరాళాన్ని సేవారత్న అవార్డు గ్రహీత లకావత్ రమేష్ నాయక్ ట్రస్ట్ సభ్యులకు అందజేశారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో బగలాముఖిట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వేద పండితులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, దర్శనం వెంకన్న శర్మ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బగలాముఖి అమ్మవారి శక్తిపీఠంలో గత మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీబగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సేవరత్న అవార్డు గ్రహీత,ప్రముఖ సంఘ సేవకులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకావత్ రమేష్ నాయక్ శుక్రవారం అమ్మవారి దర్శనం చేసుకుని తనవంతు సహాయంగా రూ.51 వేల విరాళాన్ని ట్రస్ట్ సభ్యులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌లకు అందజేశారు. సేవరత్న అవార్డు గ్రహీత రమేష్ నాయక్‌ను జడ్పీటీసీ మహేష్ గుప్త అమ్మవారి ప్రత్యేక శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ అమ్మవారి శక్తిపీఠం నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు విరాళాలను అందించిన దాతలకు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా కొత్తగూడెం సర్పంచ్ లాకావత్ మాధవి రమేష్ నాయక్ దంపతులకు బగలాముఖి ట్రస్ట్ తరుపున, శివ్వంపేట మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సురేష్ నాయక్, మోహన్ నాయక్, లాలు నాయక్, రాజేందర్ నాయక్, రాంచందర్ నాయక్, కిషన్ నాయక్, రవి నాయక్, రాజ్ కుమార్ నాయక్, విజయ్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వికలాంగులకివ్వాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య



నవతెలంగాణ-హవెలిఘనపూర్

పెరుగుతున్న ధరలకనుగుణంగా వికలాంగులకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని, వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హవేలి ఘనపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మహేష్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ వికలంగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ఖాళీ స్థలం ఉన్న వికలాంగులకు ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని కోరారు. దరఖాస్తు చేసిన వారికి పరికరాలు, రుణాలు, వివాహ ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బస్వరాజు, జిల్లా కార్యదర్శి యశోద, ఉపాధ్యక్షులు ఆగమయ్య, దుర్గ, నాయకులు సంతోష్, మాణిక్యం, యాదగిరి, యాదగిరి, స్వరూప, కిష్టయ్య, రమేష్, పాపమ్మ, ప్రమీల సావిత్రి, సరితా, సంతోషి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు. హవేలి ఘనపూర్ నూతన ఎన్‌పీఆర్‌డీ మండల కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా డి అగమయ్య, హవేలీ ఘనపూర్, మండల నూతన అధ్యక్షుడిగా అల్లం సంతోష్ ఉపాధ్యక్షులు కే యాదగిరి, కార్యదర్శి మాణిక్యం, సహాయ కార్యదర్శి టి.స్వరూప, కమిటీ సభ్యులు కిష్టయ్య, శోభ, దాసు, తదితరులు ఎన్నికయ్యారు.

అతిథులను సన్మానించిన జెడ్పీటీసీ పబ్బ మహేష్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మించిన శ్రీ బగలాముఖి విగగ్రహ ప్రతిష్ఠకు హాజరైన అతిథులను జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త సన్మానించారు. అమ్మవారి ఉపాసకులు, బగలాముఖి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్, సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వేదపండితులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, దర్శనం వెంకన్న శర్మ ఆధ్వర్యంలో దాతల విరాళాలతో నూతనంగా నిర్మించిన అత్యంత శక్తిపీఠాలలో ఒకటైనా బగలాముఖి శక్తిపీఠంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీబగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులను బగలాముఖి ట్రస్ట్ తరుపున ట్రస్ట్ సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శుక్రవారం సన్మానించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలకు విచ్చేసిన నర్సాపూర్ ఏమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులను, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ దంపతులు,మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజానర్సింహ దంపతులను, ఎంమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులను, డాక్టర్ యాదవరెడ్డి,రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి దంపతులను, స్థల దాతలు పబ్బ రమేష్ గుప్త దంపతులను, అమ్మవారి విగ్రహ దాతలు రమాదేవి తిరుపతి రెడ్డి దంపతులను, ప్రసాద్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రమణ గౌడ్, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డిని అమ్మవారి ప్రత్యేక శాలువాలతో ఘనంగా సన్మానించారు. బగలాముఖి శక్తిపీఠం నిర్మాణానికి ఆది నుంచి నేటి వరకు అన్ని కార్యక్రమాలకు పూర్తి సహాయ, సహకారలను అందిస్తున్న బగలాముఖి ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ ను ప్రత్యేకంగా అమ్మవారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పలుపంచుకున్న ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులను జడ్పీటీసీ మహేష్ గుప్తా సన్మానించారు. బగలాముఖి శక్తిపీఠం శిలన్యాసం నాటి నుంచి నేటి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వరకు ఎన్నో రకాలుగా విశేష సేవలందిస్తున్న సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పీఎంజీ యువసేన సభ్యులను అమ్మవారి ప్రత్యేక శాలువాలతో జెడ్పీటీసీ మహేష్ గుప్త సన్మానించారు.

చీడపీడలపై రైతులకు అవగాహన





నవతెలంగాణ-చిన్నశంకరంపేట

వరి పంటలకు సోకుతున్న చీడపీడలపై మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి ఆశాకుమారి రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆశాకుమారి, మండల రైతుబంధు కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాకాలం పంటలు కోసిన వెంటనే దుక్కులు ఆరకముందే వరినాట్లు వేయడం జరిగిందన్నారు. పంటలు కోసిన వెంటనే నాట్లు వేయడం వలన చీడపీడలు ఎక్కువయ్యాయని, మొగి పురుగు ఉధృతి విపరీతంగా పెరిగిందని తెలిపారు. మొగి పురుగు వ్యాప్తి చెందడానికి కారణాలు, కోసిన వెంటనే తడి ఆరకముందే యాసంగి నాట్లు వేయడంతో, అదేవిధంగా మోతాదుకు మించి యూరియాను వాడకం ద్వారా మొగి పురుగు, చీడపీడలు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు తగిన పురుగు మందులను వాడాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, శ్యామ్ కుమార్, మౌనిక పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్, నిజాంపేట రైతువేదికలలో మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ రైతులతో సమావేశం ఏర్పరిచి ప్రస్తుతం వరి పంటలో వచ్చే పురుగులు, తెగులు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో ముందస్తుగా అనగా డిసెంబర్ మాసంలో వరి నాట్లు వేసుకున్న పంటకు మోగి పురుగు ఎక్కువ ఆశించి నష్టపరుస్తున్నాయన్నారు. రైతులు మెలకువలు పాటిస్తూ చీడపీడల యాజమాన్య పద్ధతులు చేపట్టాలని తెలిపారు. రైతులకు ఎరువులు, మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు గణేష్,కావేరి , రైతుబంధు కోఆర్డినేటర్ నరసయ్యగారి విజయ్, రైతులు వెంకటస్వామి, నగేష్, లక్ష్మగౌడ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన మరుగుదొడ్డి నిర్మాణానికి శుక్రవారం స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, పీఆర్ఏఈ పవన్, ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అసిస్టెంట్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ 14వ వార్షికోత్సవం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయ, భవాని రామ లింగేశ్వర దేవాలయ 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం శ్రీ బ్రహ్మశ్రీ శివ నూరి రమణత శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరుని పూజ, అఖండ దీపారాధన, మండల దేవతాహానం, అగ్ని ప్రతిష్ఠ, మూలమూర్తుల మూలమంత్ర అవనం, పూర్ణాహుతి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సేవ , ఊరేగింపు, భజనలు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటలక్ష్మి రఘురాములు, సంధ్యారాణి పరం జ్యోతి, ఆనంద్, గణేశ్, దివాకర్, నవీన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పోయిన సెల్ ఫోను లభ్యం

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని మారుతి ఫుడ్ ఫర్నిచర్‌లో కార్మికుడు దర్మోజి స్వామి గత సంవత్సరం ఆగస్టులో కూలీ పనులు ముగించుకొని సొంత గ్రామానికి తిరిగి వెళుతుండగా రెడ్మీ ఫోన్ జేబులో నుంచి ఎక్కడో పడిపోయింది. ఈ విషయాన్ని స్వామి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా స్థానిక పోలీస్ సిబ్బంది అయినా స్వామి, సతీష్, స్వాములు ఇంటర్నెట్ ద్వారా శుక్రవారం పరిశోధన చేయగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మాడుగుల గొల్ల స్వామి వద్ద ఫోన్ ఉన్నట్లుగా గుర్తించారు. అతని వద్ద నుంచి ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితునికి అందజేశారు.



విద్యార్థి మృతిపై ఉన్నతాధికారితో విచారణ జరపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సిర్గాపూర్ గిరిజన గురుకుల విద్యాసంస్థలో రెండు అంతస్తుల భవనం పైనుంచి పడి మృతి చెందిన విద్యార్థి మరణం పట్ల జిల్లా ఉన్నతాధికారితో విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియో, ఉద్యోగం, మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. సిర్గాపూర్ గిరిజన విద్యాసం స్థలో ఇంటర్ చదువుతున్న రమావత్ లక్ష్మి రెండంతస్తుల భవనం పైనుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయిందన్నారు. కాగా విద్యార్థి మృతిపై జిల్లా ఉన్నతాధికారితో విచారణ జరిపించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని సస్పెండ్ చేయాలన్నారు. లేనియెడల అన్ని విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. నాయ కులు పాండు,రజుకుమర్ తదితరులు ఉన్నారు.



ఘనంగా బెక్కల్ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగ ంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ లింగారెడ్డి పట్టు వస్త్రాలు తలంబ్రాలను మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్చారణలతో కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, ఉప సర్పంచ్ చొప్పరి బాలయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు గొట్టపర్తి వెంకటయ్య, రెడ్యా బోల్లు, సంపత్, అర్చకులు మఠం శివకుమార్, భద్రప్ప, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పేద యువతి పెండ్లికి ఉమర్ సుల్తానా చేయూత

నవతెలంగాణ-దుబ్బాక



పేద యువతి పెండ్లికి చేయూతనందించి తన పెద్ద మనసును చాటుకున్నారు. ఇందుప్రియాల్ అంగన్వాడి టీచర్ ఉమర్ సుల్తానా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో పేద కుటుంబానికి చెందిన లకడబోయిన భారతి యాదగిరి దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి తనవంతుగా 50 కేజీల బియ్యం, చీర, ఆర్థిక సాయాన్ని అమ్మాయి తల్లిదండ్రులకు శుక్రవారం అందజేశారు. పేదలకు సాయం చేయడమే తన ధ్యేయమన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, తనకు తోచినంత సాయాన్ని తప్పకుండా అందజేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. జర్నలిస్టులు పుట్టరాజు, మహేష్ పలువురున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- బత్తుల రాజు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సేవలు అభినందనీయమని అడ్వకేట్ బత్తుల రాజు అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానా వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో దాదాపు నూట యాభై మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీమన్నారు. దాదాపు 220 రోజులుగా ఉచితంగా ప్రభుత్వ దవాఖానాలో అల్పాహారం పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. మానవసేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, ఎల్లం రాజు, శ్రీధర్,రాము పాల్గొన్నారు.

మున్సిపల్ దుకాణాల వేలం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 1, 14వ వార్డుల్లో నిర్మించిన మున్సిపల్ దుకాణాల అద్దెకు సంబంధించిన వేలం ప్రక్రియను శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి సమక్షంలో నిర్వహించారు.రెండు వార్డుల్లో కలిపి మొత్తం 21 దుకాణాలు ఉండగా ఇదివరకే 4 దుకాణాలు వేలం పాట కాబడ్డాయి. మిగిలిన 17 దుకాణాలకు శుక్రవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 5 దుకాణాలు మాత్రమే వ్యాపారస్తులు వేలం పాట పాడి దక్కించుకున్నట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. మిగతా 12 దుకాణాలకు మరోసారి బహిరంగ వేలం నిర్వహిస్తామని చెప్పారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. కంటి పరీక్షలు జరుగుతున్న తీరును వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు

మహంకాళి ఆలయంలో బోర్ మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



అప్పనపల్లి మహంకాళీ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఎంపీపీ నిధుల నుంచి బోరు వసతి కల్పించామని దుబ్బాక ఎంపీపీ పుష్పాలత కిషన్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండలం పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో మహంకాళి దేవాలయం వద్ద ఎంపీపీ నిధులతో మంజూరైన బోరు మోటర్‌ను శుక్రవారం దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాస్, అప్పనపల్లి ఎంపీటీసీ చిర్ర లావణ్య యాదగిరి, సర్పంచ్ పోషాద్రిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి ఎంపీపీ నిధులు వెచ్చించి బోరు సౌకర్యం కల్పించామన్నారు. ఈ సౌకర్యం ద్వారా భక్తులకు నీటి సౌకర్యం తీరనుందన్నారు.ఈ సందర్భంగా ఆలయకమిటి సభ్యులు ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మైసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

నంగునూరు ఎంపీడీవోగా ఫైజా అహ్మద్

నవతెలంగాణ-నంగునూరు



ట్రైనింగ్ కలెక్టర్ ఫైజా అహ్మద్ నంగునూరు మండల అభివృద్ధి అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,జడ్పీ సీఈఓ,డీపీఓ,డీఎల్పీఓ,ఎంపీఓ ఏపీఓ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మహ బూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం మర్పడ గ్రామం లో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి పాదయాత్రలో సిద్దిపే ట నాయకులు, టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, చందు, కిరణ్, ప్రసాద్, భాను, లింగ రెడ్డి, వీరా రెడ్డి, కార్యకర్తల పాల్గొన్నారు.

నేడు సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-బెజ్జంకి : బెజ్జంకి, గన్నేరువరం సీపీఐ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం మండల కేంద్రంలోని స్థానిక సత్యార్జునా గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ తెలిపారు. సమావేశానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అయా మండలాల్లోని సీపీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని రూపేశ్ కోరారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం







నవతెలంగాణ-బెజ్జంకి

కంటి వెలుగు కేంద్రాల్లో ప్రతి రోజు సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి సరోజన సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దాచారం గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను సరోజన సందర్శించి పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీడీఓ రాము, ఎంపీఓ విష్ణు వర్దన్, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రంలో పరీక్షలు చేయించుకున్న వారికి సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షురాలు ద్యావనపల్లి మంజుల కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 1వ వార్డులో కంటి అద్దాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలు విజయవంతంగా కొనసాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతమే కాకుండా పట్టణ ప్రాంతాలకు కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆర్థికంగా లేని వారు చాలామంది చూపు కోల్పోతున్నారని అలాంటి వారికి ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్ చందు, వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ విద్యాధర్, కౌన్సిల్ సభ్యులు మెట్టయ్య తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మద్దూరు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు మెరుగైన వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్లపల్లి శ్రీధర్, ఎంపీఓ కాజా మొయినుద్దీన్, వార్డు సభ్యులు అనిల్ కుమార్, డాక్టర్ స్టువర్టైన్, ఏపీఎం భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ రవీందర్ రెడ్డిలు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రమైన బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాస్, ఎంపీవో నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ బండమీది బాలలక్ష్మి మల్లయ్యలతో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామక్కపేట్ పీహెచ్సి వైద్యాధికారి. హిమ బిందు, కంటి వెలుగు డాక్టర్లు, పీహెచ్సి సిబ్బంది భాస్కర్, ఏఎన్ఎంలు, అంగన్వాడీ ఆయాలు, బొప్పాపూర్ బిఆర్ఎస్ నాయకులు రామా గౌడ్, గ్రామస్తులు, పాలకవర్గ బృందం ఉన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మండల కేంద్రంలో విజయవంతంగా కొనసాగిస్తున్నట్టు చిన్నకోడూరు ఎంపీటీసీ 1 పానుగంటి శారదా రమేష్ అన్నారు. రాష్ట్రంలో కంటి సమస్యలతో ఏ ఒక్కరు బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వెలుగు పథకాన్ని ప్రారంభించారన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో శుక్రవారం నాటికి దాదాపు వేయి మంది ప్రజలు పరీక్షలు చేయించుకున్నారని, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశామన్నారు. కంటి వెలుగు శిబిరాన్ని 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ గ్రామ సచివాలయంలో గత వారం రోజులుగా రెండో విడత కంటి వెలుగు క్యాంపు నిర్వహించిన విషయం తెలిసిందే. క్యాంపు నిర్వహించిన రోజుల్లో కంటి అద్దాలు రాని రోగులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ ముత్యంగారి యాదగిరి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాశెట్టినరేష్ గుప్తా డాక్టర్ నాగరాజు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







ప్రభుత్వ పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం

నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని చిన్న కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా సాత్విక్, ఎంఇఓగా జగదీష్, ప్రధానోపాధ్యాయులు గా అమూల్య, ఉపాధ్యాయులుగా అమృత, స్వామి,శిరీష,పూజ, అక్షర, శివాని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదన్నారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా నిరంతరం ప్రయత్నించి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ ఐలయ్య, ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, అశోక్, సుధారాణి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ

- ఆత్మ కమిటీ చైర్మన్ లక్కర్స్ ప్రభాకర్ వర్మ

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రావురుకుల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు,ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్ వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తకాలు, ఇంగ్లీష్ డిక్షనరీ, ఎగ్జామ్ ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ పదవ తరగతి నుంచి మన భవిష్యత్తు ప్రారంభమవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్కరసు సుధాకర్ వర్మ సర్పంచ్ నీరటి కవిత రవీందర్, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం వార్డ్ మెంబర్ రాజు, పరుశరాములు , ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఫోరం అధ్యక్షురాలికి ఘన సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి

నూతన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కేంద్రం గ్రామ సర్పంచ్ ద్యావనపల్లి మంజులను శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండలంలోని అయా గ్రామాల సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. అనంతరం మంజులను సర్పంచులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలిగా ఎన్నుకున్న సర్పంచులకు రుణపడి ఉంటూ, ఎల్లవేళలా సహయసహకారలందిస్తానని మంజుల తెలిపారు. అయా గ్రామాల సర్పంచులు కరివేద విజయ, గన్నమనేని అనిత, దేవా రాజశ్రీ, శెట్టి లావణ్య, జేరిపోతుల రజిత, కుసుంబ అంజవ్వ, కనగండ్ల రాజేశం, బోయినిపల్లి నర్సింగరావు, కవ్వ లింగారెడ్డి, నాయకులు సీత భూమయ్య, నరేశ్ పాల్గొన్నారు.



ఘనంగా శివాలయ ధ్వజస్తంభం ప్రతిష్టోత్సోవాలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో పురాతన శివాలయంలో శుక్రవారం శివపంచాయతనం, నవగ్రహాలు, ధ్వజ స్థంభ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఆలయాన్ని పూలతో సుందరంగా తీర్చిదిద్దారు. వేద పండితుల మంత్రాలతో ప్రతిష్టాత్సోవాలు ఆంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అంకురారోపణం, మంటప దేవతాస్థావనం. ప్రధాన కలశస్థాపన ప్రతిమాశోధనం, మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం గణపతిహావనం, జలాధివాసం. ప్రదోషపూజ, నీరాజన సేవ, మంత్రపుష్పం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ యాదవరెడ్డి, ఎంపీటీసీ మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఆదివారం గణపతి పూజ, స్థాపిత దేవతాపూజ, హోవనము, పూర్ణాహుతి కలశోద్వాసన విశేషపూజ, శివపార్వతుల కళ్యాణం మహాదాశీర్వచనము తీర్థప్రసాద వితరణం, అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు జీవన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దుర్గారెడ్డి ,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని గజ్వేల్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సంగాపూర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాచారం శేఖర్ మాట్లాడుతూ శుక్రవారం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఉన్న మల్లన్న సాగర్ ముంపు గ్రామాల విద్యార్థులు ఈ ప్రాథమిక పాఠశాలకు రావడంతో తరగతి గదులు సరిపోవడం లేదన్నారు. విద్యార్థులకు బోధించడానికి సరిపడా ఉపాధ్యాయులు లేరన్నారు. ఉన్న ఇద్దరు టీచర్లు సక్రమంగా రాని పరిస్థితులు ఉన్నాయన్నారు, స్వీపర్స్ లేని కారణంగా విద్యార్థులే గదులను శుభ్రం చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు కనీసం కూర్చోడానికి బెంచీలు కూడా లేవన్నారు. అధికారులు స్పందించి ప్రతి పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. శానిటేషన్ వర్కర్లని నియమించాలన్నారు,లేని పక్షంలో ఆందోళన కరిక్రమలు చేపడతామని హెచ్చరించారు

రాష్ట్రంలో నిరంకుశ పాలన



నవతెలంగాణ- గజ్వేల్

రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా బాలకృష్ణ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నాయకులు ఉప్పల మధు, మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరవీరుల త్యాగం పునాదుల మీద తెలంగాణ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. ఇంతవరకు గజ్వేల్ ప్రజలకు బస్టాండు లేకపోవడం కేసీఆర్ అభివృద్ధికి అద్దం పడుతుందన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గానికి పంపకాల మీద ఉన్న దృష్టి అభివృద్ధి మీద లేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, యెల్లు రాంరెడ్డి, గురువా రెడ్డి, కప్పరప్రసాద్ రావు, పేర్ల శ్రీనివాస్, కూడిక్యాల రాములు, నందన్ గౌడ్, బీజేపీ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, అసెంబ్లీ కో కన్వీనర్ మహేష్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ యాదవ్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెంద్యాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు దుబాకుంట నరేష్, విజయ్, నరసింహ చారి, యువ మోర్చా, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏగొండ, రజినీకాంత్, నాయకులు జయప్రకాశ్, సిల్వరి జనార్ధన్, పాల్గొన్నారు.

వేల్పుల యాదగిరి కుటుంబానికి పరామర్శ

- అధైర్య పడొద్దు, అండగా ఉంటామని భరోసా

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

నూతన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల యాదగిరి ముదిరాజ్ గారి తల్లి పెంటమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమన్నారు. అధైర్య పడొద్దని తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెరుకు శ్రీనివాస్ ఆకుటుంబానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపరి రమేష్, కందుకూరి బాలరాజు గౌడ్, డబ్బా ఎల్లం, చౌదర్పల్లి రాజలింగం, కనకరాజు, బాలమల్లు, చిన్నోళ్ల రాజయ్య, పొట్టేల బాబు, మల్లయ్య, చంద్రశేఖర్, అబిద్, నర్సింలు, గాజుల రమేష్, పవన్, షేర్ పల్లి స్వామి ఉన్నారు.



మానసిక వికలాంగ విద్యార్థులకు సహాయం

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మనవరాలు లితీష పుట్టినరోజు సందర్భంగా అభయ జ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో విద్యార్థులకు అల్పాహారము, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభయ జ్యోతి విద్యాలయం ప్రిన్సిపల్ జోజీ, వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, వనితా క్లబ్ అధ్యక్షురాలు కృష్ణవేణి, ట్రెజరర్ విజయలక్ష్మి , వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు హరి కిరణ్, భాస్కర్, జూలూరి శ్రీనివాస్, గండె శ్రీనివాస్, పాల్గొన్నారు

దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

నియోజకవర్గ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీసాయి భగవాన్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతన దేవాలయాల నిర్మాణాలకు సహకరించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోదారణ చేస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-హత్నూర



అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. హత్నూర మండలం గోవిందారాజ్‌పల్లి గ్రామానికి చెందిన సమ్మన్నా గారి అమరేందర్ రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్నాడు. కాగా ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.75,000 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును బండమీది కృష్ణ ఆధ్వర్యంలో బాధితుడికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంట రెడ్డి,హన్మంతారెడ్డీ లు ఉన్నారు.

సంగారెడ్డి నుంచి ఎమ్మెన్నార్, బీవీఆర్ఐటికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు, వారి తలిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెన్నార్, బీవీఆర్ఐటీకి సంగారెడ్డి నుంచి ప్రత్యేక బస్సులను తిప్పనున్నట్టు డిపో మేనేజర్ పి.ఉపేందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.సంగారెడ్డి డిపో నుంచి ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ఎంఎన్ఆర్ మరియు బీవీఆర్ఐటి నర్సాపూర్ వరకు కాలేజ్ విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేకంగా రెండు బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మాణిక్యం అభినందనలు

నవతెలంగాణ-సంగారెడ్డి



గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన 12వ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన సంగారెడ్డి జిల్లా క్రీడాకారులకు పట్నం మాణిక్యం అభినందనలు తెలియజేసి మెడల్స్ వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులను తీర్చి దిద్దినందుకు నరసింహ ఎన్ఐఎస్ కోచ్‌ని అభినందించారు. క్రీడల ప్రాధాన్యతను తెలుపుతూ యువతలో ఇలాంటి క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించి పెంపొందించాలని, తన సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. నరసింహ, బాలాజీ, పూర్వ ఖేర్, రుచి, యాదవ్, పింకీ, మెహతా, అజయ్ కుమార్, అనిల్ కుమార్, శివ జ్యోత్ సింగ్, సంజయ్ సింగ్, జ్యోతి లాంటి మొదలైన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.

వివాహ వేడుకకు వచ్చి.. గుండెపోటుతో మృతి



(ఫైల్)

నవతెలంగాణ-పుల్కల్

వివాహ వేడుకకు హాజరై ఇంటికి వెళ్తుండగా.. హఠాత్తుగా గుండెపోటు వచ్చి వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన పుల్కల్ మండలంలోని సింగూరులో శుక్రవారం జరిగింది. స్థానికులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిపల్లి మండలంలోని బుసిరెడ్డిపల్లికి చెందిన హుస్నాబాద్ మల్లయ్య(65) పుల్కల్ మండలంలోని సింగూరు గ్రామంలో తన బంధువుల వివాహ వేడుకకు హాజరయ్యాడు. వివాహానంతరం తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో హఠాత్తుగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుని మరణం పట్ల అనుమానం ఉన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు.

స్కాలర్ షిప్ కొరకు దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-మెదక్ రూరల్

స్కాలర్ షిప్‌ల కొరకు దరఖాస్తులకుగాను మార్చి నెల 31 వరకు పెంచడం జరిగిందని షెడ్యూల్ కులాల అధికారిని విజయలక్ష్మి తెలిపారు. స్కాలర్ షిప్‌ల మంజూరుకు గత జనవరి 31 వరకు గడువు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మార్చి నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు అర్హత గల విద్యార్థులందరు దరఖాస్తు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తాం



బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలందరికీ తెలపడానికి ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడూరు గ్రామంలో తాడూరు, చిట్యాల గ్రామాల శక్తికేంద్రం ఇంచార్జి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అవినీతి బూబాగోతాన్ని నియోజకవర్గ ప్రజలకు తెలిసే విధంగా ప్రతి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని తెలిపారు. సమావేశంలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు కాశెట్టి పాండు పటేల్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్,జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీను,రాష్ట్ర నాయకులు కెవిఎల్ఎన్ రెడ్డి,తోకల ఉమారాణి, అంకుగారి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు

నవతెలంగాణ-బెజ్జంకి



వేళాపాలలేని విద్యుత్ సరఫరాతో మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటలు ఎండుపోతున్నాయని, ఈ సమయంలో 24 గంటలు విద్యుత్ సరఫరా అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండడం రైతులను మోసం చేయడమేనని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు లోకటి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలపై సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దాటవేసే ధోరణిని అవలంబిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించాలని, లేనిపక్షంలో భేషరుతుగా సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన కుంట రాజు(38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. ఇంటి సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు వైర్ పోవడంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. తనకున్న అవగాహనతో ఫీజు వైరు సరిచేసేందుకు కరెంటు స్తంభం పైకి ఎక్కాడు. ఆ సమయంలో కరెంటు లేకపోవడంతో చకచకా పని పూర్తి చేసుకోవచ్చని వైరు సరి చేసేందుకు ప్రయత్నించాడు. ఒక్కసారిగా కరెంటు రావడంతో షాక్‌కు గురై స్తంభం పైనే ప్రాణాలు విడిచాడు. అక్కడే ఉన్న స్థానికులు గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు గ్రామానికి కరెంటు సరఫరా నిలిపివేశారు. అప్పటికే రాజు ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనను చూసిన స్థానికులు గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో కరెంటు స్తంభం పైన ఉన్న రాజు మృతదేహాన్ని కిందికి దింపారు. భార్య కృష్ణవేణి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా సంగమేశ్వర ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-సదాశివాపేట

సదాశివాపేట పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరం వార్షికోత్సవం వైభవంగా జరుగుతున్నది. కాగా శివనామ స్మరణలోనే భక్తితో పాటు విముక్తి దొరుకుతుందని ఆలయ పూజారి జి. మోహన్ రావు అన్నారు. వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ భక్త బృందం, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఊరేగింపు చేపట్టారు. డప్పు వాయిద్యాలు, శివ స్వాముల శివనామ కీర్తనలతో పురవీధుల మీదుగా ఆలయం చేరుకొని కలశ నీటితో శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ పూజారులు మోహన్ రావు, నారాయణరావులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడుచుకోవాలన్నారు. ఆలయ కమి టీ భక్త బృందం కౌన్సిలర్ ఆకుల శివకుమార్, మారేపల్లి చిన్న శివ కుమార్, మల్లికార్జున పూర్ణచందర్, వీర ప్రతాప్, పిల్లోడు రాచనగురు స్వామి, సుధాకర్ స్వామి, సంగమేశ్వర స్వామి, శ్రీనివాస స్వామి. సుబ్రహ్మణ్యం, మణికంఠ, మహిళ విభాగం లీలావతి, నాగ శైలజ, లక్ష్మి, విజయ లక్ష్మి, అన్నపూర్ణ, ఆకుల మంజుల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబాలను ఆదుకుంటుందని, కష్టసుఖాలలో అండగా నిలబడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. రాయపోల్ మండలంలోని మంతూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. నాలుగు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. అలాంటి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ భరోసాను కల్పిస్తామన్నారు. మంతూర్ గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మహమ్మద్ సజ్జత్ అలీ, చాకలి మురళి దాస్, జోడు రామయ్య, పట్నం మల్లయ్య కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మంతూర్ సర్పంచ్ వెంకట రామిరెడ్డి, వైసీపీ రాజిరెడ్డి కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మండల మైనార్టీ సెల్ నాయకులు జాఫర్, ఉప సర్పంచ్ రూప నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి , టెంకంపేట నర్సింహులు, యాదగిరి, జగపతి రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, నర్ర రాజేందర్, స్వామి, ఎల్లం, జీవన్ ,చిరంజీవి, నరసింహా రెడ్డి, జహంగీర్, షాదుల్, శ్రీనివాస్ చారి, అర్జున్ , ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో అరాచకాలు చూస్తుంటే విలన్లు కూడా సరిపోరు

వచ్చే ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇవ్వండి
బిజెపి నాయకురాలు సినీనటి జీవిత రాజశేఖర్

నవ తెలంగాణ - సిద్దిపేట



సినిమాల్లో విలన్‌ల మాదిరిగా సిద్దిపేటలో అరాచకాలు కొనసాగుతున్నాయని బీజేపీ నాయకురాలు, సినీ నటి జీవిత రాజశేఖర్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పోచమ్మ గుడి వద్ద శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవిత మాట్లాడుతూ తమ కష్టాలు తీరుస్తారని మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను గెలిపించిన ప్రజలకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి అండగా నిలిచేది బీజేపీ మాత్రమేనని తెలిపారు. అందుకే ఈసారి ప్రజలు ఆలోచించి బీజేపీని గెలిపించాలని కోరారు. బీజేపీకి మద్దతుగా 6359199199 నెంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట కోమటి చెరువులో, మిషన్ భగీరథ పథకంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు కానీ కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబంగా మారిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంత్రి హరీష్ రావు అనుచరులకు మాత్రమే పంపిణీ చేశారని, ఆటో డ్రైవర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది బాధాకరమని ఆవేదన చెందారు. ధరణిలో అన్ని అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. హరితహారంలో భాగంగా నాటిన కోనోకార్పస్ చెట్లతో ప్రజలు అనారోగ్యం పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ప్రధాని మోడీ దేశాన్ని అగ్రరాజ్యాల సరసన భారత్‌ను నిలబెడుతున్నారని అన్నారు. తెలంగాణలో ప్రజా రంజక పాలన రావాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పట్టణానికి చెందిన లావణ్య మాట్లాడుతూ పట్టణంలో తాను రూ.3.30 లక్షలకు 80 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని, ఎనిమిది మంది నాయకులు, కౌన్సిలర్లు తన స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని సభలో తన గోడు వినిపించారు. వెంటనే జీవిత మాట్లాడుతూ తాను మద్దతుగా ఉంటానని, ఇలాంటి అరాచకాలు సిద్దిపేటలో ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, బాలేష్ గౌడ్, వంగ రాంచంద్రారెడ్డి, విద్యాసాగర్, ఉపేందర్ రావు, కోడూరి నరేష్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, దాబా నరేష్, అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల కోసమే మహిళ హత్య



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ అటవీ ప్రాంతంలో గురువారం ఓ మహిళ మృతదేహం లభ్యమైన విషయం విధితమే. కాగా డబ్బుల కోసం గొడవపడి తోటి అడ్డా కూలీ అయిన ఓ వ్యక్తి ఆమెను హతమార్చినట్టు పోలీసుల విచారణలో తేలింది. జహీరాబాద్ సీఐ తోట భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. మునిపల్లి మండలంలోని అంతారం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రుక్కమ్మ(50) గత కొన్ని రోజులుగా రంజోల్ గ్రామంలో నివాసముంటూ జహీరాబాద్ పట్టణంలో అడ్డా కూలీగా పనులకు వెళ్తున్నది. అయితే గురువారం రోజున భరత్‌నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఖదీర్ అనే వ్యక్తి రుక్కమ్మను రంజోల్ గ్రామానికి పనికి తీసుకెళ్లాడు. అక్కడ సరిపడు సామగ్రి లేకపోవడంతో పని లేకుండా పోయింది. దీంతో పని లేనందున బిర్యానీ, మందు తీసుకుని అల్గోల్ అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ మద్యం సేవించిన అనంతరం డబ్బుల విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఖదీర్.. రుక్కమ్మ మెడకు ఆమె చీర కొంగును బిగించి హత్య చేశాడు. మృతురాలి ఫోన్ తీసుకుని కర్ణాటకకు పారిపోయడు. సీసీ కెమెరాల ఆధారంగా నిఘా పెంచిన పోలీసులు.. జహీరాబాద్ పాత చెక్‌పోస్టు వద్ద వలపన్ని నిందితుడిని శుక్రవారం పట్టుకున్నారు. కాగా నిందితుడు నేరం అంగీకరించడంతో స్థానిక కోర్టులో హాజరుపరచినట్టు సీఐ తెలిపారు. 24 గంటలు గడవకముందే హత్య కేసును చేదించిన పోలీస్ సిబ్బందికి అవార్డు నిమిత్తం జిల్లా ఉన్నతాధికారులకు రెఫర్ చేస్తానన్నారు.

విద్యార్థిని మృతికి నిరసనగా కళాశాల ఎదుట ఆందోళన

- 10 మంది పై కేసు.. మూడు వాహనాలు సీజ్

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో భవనం పై అంతస్తు నుంచి రమావత్ లక్ష్మి దూకి ఆత్మహత్య చేసుకున్న కేసులో తమకు న్యాయం చేయాలని.. బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తరపు బంధువులు శుక్రవారం కళాశాల గేటు ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతున్న రమావత్ లక్ష్మి ఇటీవలే కళాశాల భవనం పైనుంచి కింద దూకి ఆత్మహత్యకు పాల్పడగా.. రెండ్రోజుల అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు, తాండావాసులు మూడు వాహనాల్లో సిర్గాపూర్ చేరుకొని విద్యార్థి మృతికి సిబ్బంది వేధింపులే కారణమని ఆరోపిస్తూ కళాశాల గేటు ముందు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు నారాయణఖేడ్ డీఎస్పీ బాలాజీ ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి చేరుకుని.. ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఆందోళనాకారులు గేటుకు వేసిన తాలాన్ని ఊడదీసి కళాశాలలోకి వెళ్లేందుకు యత్నించారు. విద్యార్థి మృతిపై ఏమైనా అనుమానాలు ఉంటే.. సిబ్బంది పని తీరు బాగో లేకుంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలని సమస్య ను చట్టపరంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కళాశాలపై దాడి చేయడం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం చట్ట విరుద్ధమని డీఎస్పి విద్యార్థి బంధు వులకు నచ్చజెప్పారు. అయినా వారు ఎంతకీ వినకపోవడంతో.. కళాశాల గేటును ధ్వంసం చేసిన 10 మంది పై కేసు నమోదు చేసి.. అక్రమంగా వాహనాల్లో తరలి వచ్చినందుకు మూడు వాహనాలను సీజ్ చేశారు. ఆ తర్వాత నచ్చజెప్పి.. బంధువులను అక్కడ నుంచి పంపి వేశారు.

యూట్యూబర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వీవీ కన్న



నవ తెలంగాణ-సిద్దిపేట : యూట్యూబర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బీబీ కన్న, ప్రధాన కార్యదర్శిగా ముక్కపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో 50 మందికి పైగా యూట్యూబర్స్ పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీవీ కన్నా మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా శేఖర్, కార్యదర్శిగా బాలు ప్రసాద్, సాయిబాబా, సహాయ కార్యదర్శులుగా నరేష్, సుమన్, ప్రకాష్ కోశాధికారిగా సత్యదీప్, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా పరమేష్, నవీన, సత్య నారాయణ, నరేష్, గణేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. సింగర్స్, రైటర్స్, యాక్టర్స్, టెక్నీషియన్స్‌తో త్వరలో మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బీఆర్ఎస్‌పై గాడిపల్లి భాస్కర్ అసంతృప్తి

మంత్రి బుజ్జగింపులు ఫలించేనా..?

నవతెలంగాణ- గజ్వేల్





గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. స్థానిక నాయకుల తీరుపై విసిగిపోయిన భాస్కర్ చాలా రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇతర పార్టీల నుంచి ఆహ్వానం వస్తున్నాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి పోవడంతో నేరుగా ఇటీవల రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గజ్వేల్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఇంటికి వెళ్లి పక్క పార్టీల వైపు మొగ్గు చూపొద్దని బుజ్జగించారు. మంత్రి బుజ్జగింపులు ఎంతవరకు ఫలించాయో తెలియటం లేదు. మంచి గుర్తింపు ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చినట్లు ఆయన వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. 2004 నుంచి బీఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, బీసీ నేతగా నియోజకవర్గంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు గాడిపల్లి భాస్కర్. నియోజకవర్గంలో బీసీ కార్డును బాగా ఉపయోగించుకున్న బీఆర్ఎస్ ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు 2013లో రావడంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా గాడిపల్లికి అవకాశం దక్కింది. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం నూతనంగా నిర్మించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ద్వారా నిధులు మంజూరు చేసి భవనం శంకుస్థాపన చేసి నిర్మాణం చివరి దశకు వచ్చేవరకు కృషి చేశారు. మరో రూ.100 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు కావాలని ప్రతిపాదించి మంజూరు చేయించారు. లక్ష హరితహారం మొక్కలకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆయన అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ద్వారా విజయవంతం చేశారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు రావడం జరిగింది. 2018 జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు తిరిగి అవకాశం ఇవ్వకపోవడంతో అసంతృప్తికి గురయ్యారు. అప్పటినుంచి పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీలో సరియైన ప్రాధాన్యత లేదని ఆయన వర్గీయులు పార్టీ మారాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. అప్పటి మున్సిపల్ ఎన్నికలతో పాటు 2014, అసెంబ్లీ, మెదక్ పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికల్లో మంత్రులకు, ఎమ్మెల్యేలకు గాడిపల్లి భాస్కర్ నివాసం బసగా మారింది. 2018లో సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి గజ్వేల్ నుండి పోటీ చేయడంతో భాస్కర్ నివాసం ఎన్నికల కార్యాలయంలో మారిందిని ఆయన వర్గీయులు గుర్తు చేస్తున్నారు. బీసీతో పాటు పద్మశాలీ సంఘంలో జిల్లావ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న భాస్కర్‌కు ఇటీవల చాలా అవకాశాలు వస్తున్నాయి. నియోజకవర్గంలో బలమైన బీసీ నాయకుడిగా ఉన్న భాస్కర్‌కు తమ పార్టీలోకి వస్తే అవసరమైతే అసెంబ్లీ స్థానాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇతర పార్టీలో చర్చకు వస్తుంది. గతంలో 1985 నుంచి 2004 వరకు తెలుగుదేశం పార్టీలో కీలక పదవులను పొందారు. గజ్వేల్ గ్రామపంచాయతీ నెంబర్‌గా, గజ్వేల్ సమితి కోఆప్షన్ సభ్యులుగా, ఎంపీటీసీగా ఆయన సతీమణి కళ్యాణి పని చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. వివిధ పార్టీ నాయకులతో సంబంధాలు ఉన్న భాస్కర్‌కు గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం గుర్తింపు లేకుండా పోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఒకసారి మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చి చేతులు దులుపుకున్న బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మళ్లీ గుర్తించడం లేదని ఆయన వర్గీయులు చెప్తున్నారు. ఈ విషయంలో మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి మంచి గుర్తింపు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు కోరుతున్నారు. ఒకవేళ గుర్తింపు ఇవ్వకపోతే పార్టీ మారాలనే ఆలోచనలలో ఉన్నట్లు తెలుస్తోంది.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత.

నవ తెలంగాణ-రాయపోల్



నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేసి పెళ్లి పెద్దగా నిలిచారు రాంసాగర్ సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్.. శుక్రవారం రాయపోల్ మండలంలోని రాంసాగర్ గ్రామంలో నిరుపేద కుటుంబమైన తిప్పరమైన ఎల్లవ్వ-కిష్టయ్య దంపతుల కూతురి వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తిప్పరమైన ఎల్లవ్వ, కిష్టయ్య దంపతుల కూతురు రేణుక వివాహం చేయడానికి ఇబ్బంది పడుతుండడంతో పుస్తె మట్టెలు అందజేసి ఆదుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే సంతోషం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయిని రాజిరెడ్డి, వార్డ్ మెంబర్ కొండారు సుగుణ, కోరే దుర్గయ్య, ఆంజనేయులు, కల్లూరి బిక్షపతి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్ ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : ఈనెల 12న జరిగే హాఫ్ మారథాన్ 3 ఎడిషన్ ఏర్పాట్లను శుక్రవారం హుస్నాబాద్ లోని అక్కన్నపేట రోడ్డు ఎనే ప్రదేశాన్ని హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్సై ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ కుమార్ సిద్దిపేట జిల్లా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి సందర్శించి నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు చేశారు. హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమ్మి గల రమేష్- ఉపాధ్యక్షులు బొడుమల్ల సంపత్సె,క్రెటరీ మహేందర్, శ్రీనివాస్, తిరుపతి, వెంకట్ నర్సయ్య ఉన్నారు.

కంటి సమస్యల పరిష్కారానికే కంటి వెలుగు

నవతెలంగాణ-రాయపోల్:



రాష్ట్రంలో కంటి సమస్యలు లేని ప్రజలు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాయపోల్ ఎంపీడీవో మున్నయ్య, మండల వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ఆరోగ్య కేంద్రంలో ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రజల నుండి పెద్ద స్పందన వచ్చిందని ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హెూల్ నుంచి పొంగిపొర్లుతున్న మురికినీరు

నవతెలంగాణ-సిద్దిపేట



గత మూడు రోజుల నుంచి 23వ వార్డులో అక్షయ్ హెూటల్ సందులో యుజిడి మ్యాన్ హెూల్ నుంచి నీళ్ల పొంగిపొర్లుతు, రోడ్డుపై నుంచి పారుతుండడంతో వాహనదారులకు , పాదాచార్ల ఇబ్బందులు పడుతున్నారు. ఈ గల్లీలో నుంచి ఏ చిన్న వెహికల్ వచ్చినా జనం మీదికి మురికి నీరు చిత్తుతున్నాయనీ, షాపులోకి మురికి నీరు వస్తుందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడనీ దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు కౌన్సిలర్ తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.